# ఆశా జ్యోతి

రచన:
శ్రీ ఆర్. యస్. రావు.

డియర్ సుమతీ !

దయచేసి ఓపికగా, తీరికగా ఈ లెటరు చదువు. బావగా కాక పోయినా అక్కమరది అన్న అభిమానం, గౌరవంతో అయినా చదవ మని అర్థిస్తున్నా. బహుశా నీకీలెటరు చద వాలనిపించదు. అయినా మనస్సును బోధ పరచుకొని చదువు. ఇలా బలవంతం చేసి చదవమన్నందుకు క్షమించు.

ఇంకో విషయం ఎవ్వరికీ ఈ లెటరు చూపించకు. లేనిపోనిగొడవలు, మనస్పర్ధలు, కలహాలు వస్తాయి. నాపై నీకు ఏ మాత్ర మైనా అభిమానం వుంటే ఎవ్వరికీ చూపించవు. ఎవరికైనా చూపించాలని వుద్దేశం వుంటే మాత్రం చదవకు.

నేను ఫైనల్ ఇయర్ చదివే సంవత్సరం జనవరి 1 వ తేది ఇంగ్లీషు సంవత్సరాది నాడు నా జీవితములో నూతన అధ్యాయము ప్రారం భమైంది. మీ యింటి డాబా పై మనయిరు వురము ఏకాంతముగా మాట్లాడు కొనేందుకు అవకాశము చిక్కింది. ఆరోజు నా మనసు లోని కోరిక నీతో చెప్పాను. అదే నిన్ను పెళ్లి చేసుకుంటానని. "ఎంత ఆశ" అని సమాధాన మిచ్చావ్. తరువాత మాటల్లో ఏకోదర వివాహం కూడదేమోనని భయ పడ్డావ్.

సుమా ! పూర్వపు ఆచారాలూ, మూఢ నమ్మకాలు పెట్టుకొని జీవితాలు నాశనం చేసుకుంటామా ! కలసిన మనసులు దూరం చేసుకుంటామా ? మనసుంటే మార్గమే కరువా ? నాకూ - నీకు ఇష్టమైతే అటువంటి అడ్డంకులు ఏమీ లేవు. ఒక తల్లి పిల్లలు తోడి కోడళ్ళు అయితే వారిమధ్య అన్యోన్యాను రాలు వుండి కలహాలు వుండవు. అలాగే నీపట్ల కూడా. దీని విషయం నీవేమీ బాధ పడకు.

నీ అభిప్రాయాన్ని తెలియ చేయమని అడిగితే ఏదో సీరియల్ నవలలో ఒక పేరా చూపించి చదవమన్నావ్. "మనసులు కల సిన మనము పెద్దలను ఎదురించైనా పెళ్లి చేసుకుందాం" అని వుంది. నీకు జ్ఞాపకం వుందా ? నీ సదభిప్రాయానికి నేను మన సులోనే అంజలి ఘటించాను.

మరదలవని కాస్త చొరవచేసి నీ చేయి పట్టుకుంటే కోపంగా వెళ్ళి పోయావ్. నిజంగా కోపం వచ్చిందేమోనని భయపడ్డా. కాని కాఫీ తీసుకొని వచ్చి దగ్గర్లోనే కూర్చొన్నాక, ఉబుసుపోక పేక ఆడుకున్నాం. నీతో పేకాడు కునేందుకు నేను పూర్వ జన్మలో ఎంతో పుణ్యం చేసి వుండొచ్చు.

సూర్యునికి కమలములు, చంద్రునికి కలు వలు, నెమలికి చల్లని మేఘములు పూవుకి తావి, చెట్టుకుకొమ్మ, కొమ్మకు రెమ్మ, కొల నుకు గట్టు, ఇంటికి గుట్టు ఎలానో నీవూ నేనూ అలానే అని భావించాను. ఏమేమో తీయని కలలు కన్నాను.

కాని......ఇప్పటి నీ ప్రవర్తన, చేష్టలు

నన్ను నిస్సహాయునిగా చేస్తున్నాయి. నీ మనసు ఎందుకు ఇలా మారినదో నాకు అర్థం కావటంలేదు. కనీసం వూహించలేక పోతున్నాను కూడా.

సుమిత్రా! ప్రకృతిలో చాలా అందమైన వస్తువులు వుంటాయి. వాటిని చూసి ఆనందించే హక్కు ప్రతీవారికీ వుంటుంది. దానిని ఎవరూ కాదనలేరు. నేను కూడా అంతే కాని ఆ ఆనందాన్ని అనుభవించే తీరులలో, ఆస్వాదించే రీతులలో ఎదుట వ్యక్తి ప్రవర్తనలనుబట్టి మనసు మారుతుంది. ఎవరికోగాని అంతటి అదృష్టం లభించదు. ఆ 'ఎవరికో' అన్నది నేనే అయి ఎందుకు కూడదు?

కాని ఒక్కటి ఆలోచించు. నాకు ధనము లేక పోవచ్చు. కాని మనసు వుంది. మనసివ్వగలను. ప్రేమించగలను. నీ మనసు అర్థము చేసుకొని, నీయిష్టాలను నెరవేర్చేందుకు నా సాయశక్తులా ప్రయత్నిస్తాను. నీవు ధనవంతుల బిడ్డవు. నేను పేదవాడను. అది అంతస్థులకు. అంతరాత్మలకు మాత్రము కాదు. ప్రేమకు కావలసినది ప్రేమే. వివాహము చేసుకొనే ముందు ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. మనసిచ్చిపుచ్చుకోవాలి. అటులకాని నాడు వారి జీవితములో ఒడుదుడుకులు తప్పకుండా వస్తాయి.

నేను కూడా తోటి మానవుల్లో ఒకనిగా పుట్టాను. వ్యక్తిగా నాలో కూడా హృదయముంది. ప్రకృతి సిద్ధముగా నేనూ ప్రేమించాను. నాలో కలిగిన ఈ ప్రేమానురాగాలకు కారణం నీవే. నీవే ఈ ప్రేమ మొక్కను నాటుపోసి నీరుపోసి పెంచావ్. పెంచినవారికే తృంచే అధికారముంటుంది. నీకు ఇష్టము లేకుంటే తృంచేయ్. సంతోషముగా ఆనందిస్తాను.

కలత బారిన నా మనసు ఆత్మీయతను కూడా గుర్తించటం లేదు. ఏమేమో వ్రాస్తున్నా. క్షమించు.

నాకు ఈ లోకంలో ఎవరైనా ఆత్మీయులు, ప్రాణాధికులు వున్నారంటే నీవుతప్ప వేరే ఎవరూ లేరు. అందుకే నీకో సంగతి చెప్పాలనుకుంటున్నా. సావకాశంగా చదివి ఒక నిర్ణయానికి రా. ఒక్కొక్క విషయంలో యుగానికి లేని విలువ ఒక్క క్షణంలో వుంటుంది. జీవితకాలమంతా శ్రమించి నిర్మించినదానిని ఒక్క క్షణంలో సమూలంగా నిర్మూలించవచ్చు. అప్పుడు పరిణామం ఎంతో భయంకరంగా కూడా వుంటుంది, అందుచే జాగ్రత్తగా ఆలోచించు.

నేను P. U. C. చదివే రోజుల్లో ఒక అమ్మాయితో పరిచయం కలిగింది. పేరు సుభద్ర. పాపం, తన తల్లి వుండికూడా మాతృప్రేమకు నోచుకోలేకపోయింది. అందుకే ఆమెపై అభిమానము, జాలి కలిగాయి. మారటి తల్లి పోషణలో వుంటూ తన కష్టసుఖాలన్నీ నాతో చెప్పేది. మనసులోని బాధలు దాచుకొనేకొద్ది బరువెక్కుతాయి, తనని అభిమానించి అర్థంచేసుకొన్నవాళ్ళకు చెప్పుకుంటే కొంతైనా తీరుతుందని నాతో చెప్పేది. చేతనైనంతా ఆమెను ఓదార్చేవాడిని. తన అమాయకత, నిస్సహాయతను

చూసి ఆమె మనస్సు శాంతికోసం రోజూ కలుస్తూ వుండేవాడిని. ఈ పరిచయమువలన నేను ఆమెకు స్నేహితుడనయ్యాను.

కాని ఆ అమ్మాయిపై నాకు ఎటువంటి అభిప్రాయం లేదు. ఈ పరిచయము, స్నేహము సుమారు నాలుగు సంవత్సరాలుగా జరిగింది. తరువాత వాళ్ళనాన్నగారు మంచి వుద్యోగం చేస్తున్న ఒక అబ్బాయిని చూపించి తన అభిప్రాయం అడిగారు. నచ్చలేదని చెప్పింది. ఒకసారి ఆమెతో ఏకాంతంగా కలవడం జరిగింది. ఆమె మనజాతి కాకపోయినా, మనసు కూడగట్టుకొని తను నన్ను పెళ్ళిచేసుకుందుకు నిశ్చయించుకుందని చెప్పింది. నిజముగా నేను ఆ పరిస్థితులలో ఎలా నిలువగలిగానో నాకే అర్థంకాదు.

తరువాత ఆ అమ్మాయితో నేను పెళ్ళి చేసుకోలేనని, నిన్ను పెళ్ళిచేసుకొనే వుద్దేశంలో వున్నాననికూడా చెప్పాను. ఆమె నిజముగా చాలా బాధపడింది. పెళ్ళిచేసుకోమని ప్రాథేయపడింది. కాదన్నాను. రెండు మూడు రోజులు తను భోజనం చేయలేదు. పదిరోజులు జ్వరంతో బాధపడింది. ఆమెను చూసి నా మనసు చివుక్కుమంది. నన్ను అపార్థం చేసుకుంది. ఎన్నో నిష్ఠూరాలు వేసింది. ఓర్చాను.

అంతకాలమూ, నేను తనతో మాట్లాడుతూవున్నానని, నేను ఆమెను ప్రేమిస్తున్నానని తను అనుకుంది. అదే విషయము ఆమెతో చెప్పి వారించాను. తనే తొందరపడ్డానని అంది. ఆమెను మనసు మార్చుకోమని కోరాను. తను సరేనంది. ఆమెను ఎలా ప్రశంసించాలో నాలో నాకు చేతకావటం లేదు.

ఆమెను నిరాకరించేందుకు కారణం నీకు తెలుసుకదూ! నీవు నాదానవని ధృఢ నమ్మకంతోనే అలా చెప్పాను. ఈ నాకోరిక మనీవు ఆనాడే కాదని వుంటే, ఆమెను పెళ్ళి చేసుకొని వుండేవాడని. నీపై ఏమేమో వూహించుకొని ఎన్నో గాలి మేడలు కట్టుకున్నా. నా ఆశలన్నీ నిరాశమేనా?

నేను మీయింటికి వస్తే పలుకరించుటమూ లేదు, సరికదా ఎదుటపడుతే తప్పుకుంటున్నావ్. ఆకాశంలో ఆజాబిల్లైనా అందుతుందేమోగాని, నీదర్శన భాగ్యం లభించటం కష్టమై పోతుంది. అలాంటి పరిస్థితులలో వున్న నా మనసు ఎంతలా మధన పడుతుందో నీవు వూహించావా? హృదయానికి స్పందించే శక్తి వుందంటారు. కనుకనే గాయపడుతుంది. ఒక్కోసారి ముక్కలే అవుతుంది. నా మనసూ అంతే.

లేకుంటే నీపై నాకు ఎంత ప్రేముందో అని పరీక్షిస్తున్నావా? ప్రేమకు పరీక్ష పెట్టవచ్చు. కాని ఇంతటి కఠినమైన పరీక్ష ఎవరూ పెట్టరు. నిజముగా పరీక్ష పెట్టేలాగుంటే ఇంతటితో ఈ ముఖాభావము చాలు. నేనే ఓడిపోతాను. ఇంతకంటే కోరే నీ పరీక్షకు సమాధానము చెప్పాలా? జయాపజయాలు దైవాధీనాలంటారు పెద్దలు. కాని ఇటువంటి ప్రేమ పరీక్షల్లో ఇరువురికీ జయముకలుగుతుంది.

(తరువాయి 18వ పేజీలో)

ప్రారంభించాడు. అంతలో డా॥ జాన్సన్ వచ్చాడు, ఆతురతగా...! పరిస్థితి అవగాహన మైంది. "ఇలా అరిస్తే ప్రయోజన మేమిటి ఆలివర్? డబ్బువచ్చే మార్గం చూడు!" సలహా యిచ్చాడు.

ఆ సలహా నచ్చిన స్మిత్...లోనికి వెళ్ళి ఓ వ్రాత ప్రతిని తెచ్చాడు. వెన్వెంటనే జాన్సన్...దానిని ఓ పబ్లిషర్ కి 50 పౌన్లకి అమ్మాడు. దాంతో ఇంటావిడ చల్ల బడింది.

అంత బీదవాడు...కష్టజీవి...గోల్డ్ స్మిత్. పాపం అదే అతని ఆఖరి నవల! కాని అదే గోల్డుస్మిత్ సాహిత్యంలో చెరగని ముద్ర వేసింది. అప్పటి ఆంగ్ల సాహిత్య ప్రపంచంలో ఓ నూతన సూర్యుడ్ని సృష్టించింది.

పాపం మహాకవి గోల్డ్ స్మిత్...అర్ధశతాబ్ధి అయినా పూర్తి కాకుండ...మైలు రాయికీ...మైలు రాయికి మధ్యమార్గంలోనే గమ్యం చేరిపోయాడు. కాదు...కాదు..., ఆయన భౌతిక కాయం తప్ప...అంతరాత్మ మాత్రం...గమ్యం చేర లేదు...నిరంతరం... అతని అనేక వ్యాసాలలో కవితనలో...నవల లలో...నిత్యం...అతని దివ్యవాణి వినబడు తూనే వుంది మనకు.

అతని సాహిత్యంలో గోల్డ్ స్మిత్...మృత జీవి!! భావి సంతతి వారికి చిరస్మరణీయుడు.

(వ్యాసం శ్రీ శారదాంబకు అంకితం)

---

"కథాంజలి" లో వెలువడే రచనలన్నీ కేవలము కల్పితం. ఎవరినీ వుద్దేశించి వ్రాశినది కాదు. రచయితల రచనలకు మేము ఏ మాత్రమూ భాధ్యులుకాదు.

– సంపాదకుడు.

---

(18వ పేజీ తరువాయి)

నీవుద్దేశం ఎల్లవేళలా అనుకూలంగా వుండాలని వేయి దేవుళ్ళకు మ్రొక్కుతున్నా. నీ సమాధానం అనుకూలంగా వుంటే, ఈ రాజు ఎప్పుడైనా మీవూరు రావడం జరుగుతుంది. లేకుంటే ఎవరూ–ఎప్పుడూ – ఎక్కడా చూడరు – చూడలేరు.

ఎవరో సినీమా కవి చెప్పినట్లు అగాధమైన జలనిధిలో ఆణిముత్యమున్నట్లు నా నిరాశలోకూడా ఎక్కడో ఆశాజ్యోతి వెలుగుతుంది. అందుచేతనే జీవిస్తున్నానేమో.

నీ తీయనైన సమాధానముకొరకు
ఎదురుచూచు—
నీబావ (నేను అనుకొంటున్నా)
రాజు.

---


# కథాంజలి

[చక్కని కథల మాసపత్రిక]
స్థాపితము 1938.

| | |
|---|---|
| విడి ప్రతి. | — 25 న. పై |
| సంవత్సర చందా. | — రూ. 4-00 |

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హెగ్గింబాతమ్స్, స్వదేశమిత్ర బుక్ స్టాల్స్ లలోనూ దొరుకును.